ఆంధ్రజ్యోతి | గుంటూరు ● మంగళవారం ● 5 ఏప్రిల్ 2016 | 5

## వ్యాధులు దరిచేరకుండా జాగ్రత్తలు పాటించాలి

### డాక్టర్ పెద్దబ్బాయి



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు మధులత, పెద్దబ్బాయి

**చిలకలూరిపేట:** పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే 90 శాతం వరకు వ్యాధులు దరిచేరే ప్రమాదం ఉండదని డాక్టర్ వి పెద్దబ్బాయి సూచించారు. ది భారత్ అభ్యుదయ సేవాసమితి ఆధ్వర్యంలో మండలంలోని దండమూడి గ్రామంలో సోమవారం పర్యావరణం- అనారోగ్యం అనే అంశాలపై ఉచిత అవగాహన సదస్సు, ఉచిత వైద్యశిబిరం జరిగింది. డాక్టర్ పెద్దబ్బాయి మాట్లాడుతూ పంచాయతీ అధికారులు గ్రామాలలోని మురుగుపారుదల సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. మురుగు నీరు ఇళ్లముందు, ఇళ్లమధ్యలోని ఖాళీ స్థలాలలో నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు కాల్వలు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. డాక్టర్ మధులత మాట్లాడుతూ ప్రజలు వేసవిలో వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా సుమారు రెండు వందలమందిని వైద్యులు పరీక్షించి రూ.10వేల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి చుక్కా జోసఫ్ ఆంథోని, ఫాదర్ కె బాలసుభాష్ చంద్రబోస్, పులిపాటి కెనడి, చుక్కా విన్సెంట్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
మంగళవారం 5 ఏప్రిల్ 2016

ది.

## 200 మందికి ఉచిత వైద్య సేవలు

**దండమూడి(గ్రామీణ చిలకలూరిపేట):** భారత అభ్యుదయ సేవాసమితి ఆధ్వర్యంలో మండలంలోని దండమూడి గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 200 మంది రోగులను ప్రముఖ వైద్యులు వెల్లటూరి పెద్దబ్బాయి, వై.మధులత పరీక్షించి రూ.10 వేల విలువ చేసే మందులను ఉచితంగా అందజేశారు. సంస్థ నిర్వాహకులు ఫాదర్ బాలసుభాష్ చంద్రబోస్, చుక్కా విన్సెంట్ పాల్, కెనడీ తదితరులు పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు పెద్దబ్బాయి, మధులత

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ఉచిత వైద్యపరీక్షల నిర్వహణ

**చిలకలూరిపేట, ఏప్రిల్04, ప్రభాతవార్త:** మండలంలోని దండమూడి గ్రామంలో భారత అభ్యుదయ సేవాసమితి అధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ వి పెద్దబ్బాయి, డాక్టర్ వై మధులత సుమారు 200 మంది రోగులకు వైద్య పరీక్షలు



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నిర్వహించి రూ.10 వేల విలువైన మందులను ఉచితంగా అందజేశారు. పర్యావరణం-అనారోగ్యం అనే అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్య క్రమంఓల సేవా సమితి ప్రతినిధి జోసఫ్ అంథోని, అర్‌సీఎం చర్చి ఫాదర్ కె బాలసుభాష్‌చంద్రబోస్, పులిపాటి కెనడి, చుక్కా విన్సెంట్ పాల్ తదితరులు పాలొన్నారు.

సాక్షి 5
అమరావతి | మంగళవారం | ఏప్రిల్ | 5 | 2016

## దండమూడిలో ఉచిత వైద్యశిబిరం

దండమూడి(చిలకలూరిపేటరూరల్): మండలంలోని దండమూడి గ్రామంలో భారత అభ్యుదయ సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ వి.పెద్దబ్బాయి,డాక్టర్ వై.మధులత సుమారు 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి రూ.10 వేల విలువైన మందులను ఉచితంగా అందజేశారు. పర్యావరణం-అనారోగ్యం అనే అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధి చుక్కా జోసఫ్ ఆంథోని, అర్‌సీఎం చర్చి ఫాదర్ కె.బాలసుభాష్‌చంద్రబోస్, పులిపాటి కెనడి, చుక్కా విన్సెంట్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

## దండమూడిలో ఉచిత వైద్య శిబిరం



**చిలకలూరిపేట రూరల్, ఏప్రిల్ 4 (ఐఎన్ ఎన్):** దండమూడి గ్రామంలో ఆదివారం రాత్రి భారత్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.వైద్యులు వెల్లటూరి పెద్దబ్బాయి, వై మధులత వేసవిలో వచ్చే వ్యాధులపట్ల అప్ర